కొన్ని శ్లోకపాదములు వాడుక పరిభాషలో నున్నవి. వాటి పూర్వాపరములు తెలియనందున విషయమును సరిగ గ్రహించుటకు వీలుకాదు. ధనమూలమిదం జగత్ అనెడి శ్లోకపాదము అందఱికి తెలిసినదే. అది ఏ సందర్భములో చెప్పబడినదో తెలియనిచో ప్రతిమానవుడును ధనమే జీవిత ధ్యేయముగ భావించుటకు అవకాశము కలుగును. పారమార్థిక చింతనతో నున్నవారికి భగవన్మూలమిదం జగత్ గ తోచును. కనుక ఈ శ్లోకమును సేకరించి అందించుచున్నాము,

వేద మూల మిదం బ్రాహ్మ్యం,
భార్యా మూల మిదం గృహం,
కృషి మూల మిదం ధాన్యం,
ధన మూల మిదం జగత్.

(ఈ శ్లోకం మదురై సౌరాష్ట్రకథాగ్రంధాలయం వ్రాతప్రతుల సంకలనంలో ఉన్నది. దీనిని సేకరించి సహకరించి అందించినవారు మాన్యులు ఆచార్య వేటూరి ఆనంద మూర్తి గారు, రిటైర్డ్ తెలుగు ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు. వారికి కృతజ్ఞతాభివందనములు.)

తాత్పర్యము.

బ్రహ్మజ్ఞానమునకు మూలము వేదములు, గృహమునకు మూలము భార్య (అందుకే కాబోలు ఆమె గృహిణి యన బడుచున్నది.), ధాన్యమునకు మూలము వ్యవసాయము, (భౌతికవిషయ సంబంధమైన) జగత్తుకు మూలము ధనము.

పాఠకులకు అందుబాటులోనున్న వివిధ శ్లోకములను పలువురికి అందుబాటులో నుంచుటకు సహకరింతురని ఆశించుచున్నాము.